తెలుగు డైలీ డిజిటల్
# సిరి
...People Voice | www.siridaily.com
బుధవారం, జనవరి 08, 2025 | సంపుటి-1 సంచిక-28 పేజీలు - 8
The Largest Readers Local Digital


## కల్పగూర్ గ్రామంలో.. మరమ్మతు పనులు

- గ్రామాన్ని సందర్శించిన డీఎల్పీవో, కార్యదర్శి
- త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తాం



సిరి ఎఫెక్ట్

సంగారెడ్డి మండలం కల్పగూర్ గ్రామంలో నెలకొన్న పలు సమస్యలపై సిరి దినపత్రిక ప్రచురించిన పలు కథనాలకు అధికారులు స్పందించారు. గ్రామంలో వీధిలైట్ల ఏర్పాటు, కల్వర్టుల మరమ్మతు, పగిలిన పైపులైన్ల ఏర్పాటు చేయించడం జరిగిందని డీఎల్పీవో అనిత, గ్రామ కార్యదర్శి శారద తెలిపారు. గ్రామాలలో సిబ్బంది కొరత ఉన్న కూడా ఎప్పటికప్పుడు గ్రామాల్లో పారిశుధ్యం, నీటి ఎద్దడి లేకుండా ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని గ్రామాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నామని తెలిపారు. సంగారెడ్డి టౌన్, (సిరి న్యూస్) 2



## బతుకు భారం.. బస్టాండే శరణ్యం

### ముసలితనంలో బాల పోచమ్మ అష్టకష్టాలు

- వయసులో ఉండగా భర్త మృతి
- కాయకష్టంతో కొడుకుని పెంచింది
- మంచంపట్టిన కొడుకు, మనవడు
- చిన్న గుడిసెలో కాళ్ళు చాపేందుకు జాగా లేదు
- దిక్కులేక బస్టాండ్‌లోనే స్థావరం
- ఆపన్నుల కోసం ఎదురుచూపులు

అందరు ఉన్నా ఆమె అనాథగా మారింది...కొడుకు పుట్టిన కొద్ది రోజులకే పోషించాల్సిన భర్త అకాల మరణం పొందాడు. దీంతో బతుకు వెళ్ళదీయడానికి కాయకష్టాన్ని నమ్ముకుంది. కొడుకును పెంచి పెద్ద చేసి ఓ ఇంటి వాడిని చేసింది. ఇద్దరు మనుమళ్ళతో కాలక్షేపం చేస్తున్న తరుణంలో పోషించే కొడుకు మంచానపడ్డాడు. దీంతో ఆ కుటుంబం బతుకు భారంగా మారి వీధిన పడింది. చిన్న మనవడు ఇల్లు విడిచి పారిపోగా, పెద్ద మనవడికి ప్రమాదంలో కాళ్లు విరిగాయి.. చిన్నపాటి గుడిసెలో కొడుకు, మనవడికే సరిపోవడంతో ముసలి ప్రాణానికి బస్టాండే దిక్కయింది...కడుపుకు సరియైన తిండిలేక..ఉండడానికి స్థావరం లేక బస్టాండ్‌ను ఆవాసంగా మార్చుకొని జీవనం సాగిస్తున్న బాల పోచమ్మ గాథ ఇది.

- చిన్నశంకరంపేట, (సిరి న్యూస్)

వివరాలు 2లో


## స్థానిక ఎన్నికల్లో.. పోటీ చేస్తా!

నాకు యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉంది

ప్రజా సేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి

- నాపై ప్రజలకు విశ్వాసం ఉంది.. నేను హార్డ్‌వర్క్ చేస్తానని నమ్ముతున్నారు
- నేను గెలిస్తే పట్టణాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా
- సిరి ప్రతినిధితో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నవీన్ కుమార్ ముఖాముఖి

7



స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈసారి పోటీ చేస్తానని.. గెలుపొందిన తరువాత చేపట్టే పనులను సైతం ముందుగానే ప్రణాళిక రూపొందించుకోవడం జరిగిందని చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నవీన్ కుమార్ తెలిపారు.. బుధవారం ఆయన సిరితో ముఖాముఖిలో మాట్లాడారు..

-చేగుంట, జనవరి 7 (సిరి న్యూస్)

## డైట్ మెనూ పాటించాలి

- విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి
- వార్డెన్, కాంట్రాక్టర్లు ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరించడం తగదు
- సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి పూజల హరికృష్ణ

7





8

## జాతీయ స్థాయిలో రాష్ట్రానికి పేరు తేవాలి

- రామాయంపేట క్రీడలకు నెలవు
- ఎల్లవేళలా క్రీడలకు క్రీడాకారులకు చేయూతనిస్తా
- మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు




## అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు

- ఎంపిక బాధ్యత రెవెన్యూ అధికారులదే
- గ్రామాలలో పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరిగేట్లు చూడాలి
- ఫిర్యాదులు రాకుండా గ్రామ సభల్లో చర్చించి లబ్ధిదారుల ఎంపిక చేయాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- తహసిల్దార్ లు, ఆర్డీవోలు, ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమీక్ష

వివరాలు 8లో

## తప్పు చేయకుంటే భయమెందుకు!

### ఏసీబీ, ఈడీ కేసులను న్యాయంగా ఎదుర్కోవాలి

- దొంగను ఎక్కడైనా న్యాయవాదితో విచారణ చేస్తారా
- మాజీ మంత్రి కేటీఆర్‌కు మెదక్ ఎంపీ రఘునందన్ రావు సూటి ప్రశ్న
- జెండా ఊపి 108 వాహనాన్ని ప్రారంభించిన మెదక్ ఎంపీ

8





# బైపాస్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోండి

- వర్తక, వ్యాపార సంస్థల బంద్ విజయవంతం
- రామాయంపేటలో బైపాస్ రోడ్డుకు స్వస్తి పలకండి

**రామాయంపేట, జనవరి 7(సిరి న్యూస్):** రామాయంపేట మండల కేంద్రంలో మంగళవారం వర్తక, వ్యాపార సంస్థలు స్వచ్ఛంద బంద్ నిర్వహించాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెదక్ టు ఎల్కతుర్తి జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా రామాయంపేట మండలం పరిధిలో బైపాస్ రోడ్ నిర్మించే ప్రతిపాదనను వ్యాపారస్తులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. బైపాస్ రోడ్ నిర్మాణం వల్ల వ్యాపారాలు పూర్తిగా దెబ్బతింటాయని, రామాయంపేట అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. అంతే కాకుండా, గతంలో నియోజకవర్గ కేంద్రంగా ఉన్న రామాయంపేట ప్రస్తుతం చిన్న మండలంగా మారి అభివృద్ధికి నోచుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బైపాస్ రోడ్ నిర్మాణం కాకుండా గతంలో ఉన్న రహదారినే విస్తరించి జాతీయ రహదారిగా కొనసాగించాలని, తద్వారా రామాయంపేట అభివృద్ధి చెందుతుందని వ్యాపారస్తులు డిమాండ్ చేస్తున్నారు. బైపాస్ రోడ్ నిర్మాణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు. బంద్ సందర్భంగా ఎలాంటి దుర్ఘటనలు జరగకుండా పోలీసులు ముందు చర్యలు చేపట్టారు. బంద్ విజయవంతం చేసినందుకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.



# ఇంటిపై దీపావళి బాంబులతో దాడి

**రామాయంపేట, జనవరి 7(సిరిన్యూస్)** ఓ వ్యక్తి ఇంటిపై దీపావళి బాంబులతో దాడి చేసిన ఘటన రామాయంపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని లక్ష్మాపూర్ గ్రామంలో రమేష్ గౌడ్ అనే వ్యక్తికి చెందిన ఇంటిపై సోమవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు దీపావళి బాంబులు ఒకచోట చుట్టి గడ్డి తగులబెట్టి ఇంటిపై వేశారు. దీంతో భారీ శబ్దం వచ్చి మంటలు చెలరేగడంతో బయటకు రావాలని ప్రయత్నించగా బయటనుండి గడియ వేయడంతో చుట్టు పక్కల వారికి ఫోన్‌లో సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి గడియ తీశారు. వెంటనే బయటకు వచ్చిన ఇంటి సభ్యులు మంటలు ఆర్పి వేశారు. ఇంటి పైకప్పు ధ్వంసం అయింది. బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో ఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై బాలరాజు విచారణ చేపట్టారు. కొందరు వ్యక్తులపై అనుమానం వ్యక్తం చేయడంతో పూర్తిస్థాయిలో విచారణ చేసి నిందితులను పట్టుకుంటామని అన్నారు.





సిరి ఎఫెక్ట్

# కల్పగూర్ గ్రామంలో.. మరమ్మతు పనులు

- గ్రామాన్ని సందర్శించిన డీఎల్పీవో, కార్యదర్శి
- త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తాం

**సంగారెడ్డి టౌన్, జనవరి 7 (సిరి న్యూస్) :** సంగారెడ్డి మండలం కల్పగూర్ గ్రామంలో నెలకొన్న పలు సమస్యలపై సిరి దినపత్రిక ప్రచురించిన పలు కథనాలకు అధికారులు స్పందించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ముందుకొచ్చారు. గ్రామంలో వీధిలైట్ల ఏర్పాటు, కల్వర్టుల మరమ్మతు, పగిలిన పైపులైన్ల ఏర్పాటు చేయించడం జరిగిందని డీఎల్పీవో అనిత, గ్రామ కార్యదర్శి శారద తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో సిబ్బంది కొరత ఉన్న కూడా ఎప్పటికప్పుడు గ్రామాల్లో పారిశుద్ధ్యం, వీధిలైట్లు, మురికి కాలువలు, గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని గ్రామాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నామని తెలిపారు. ప్రకృతి వనం వెళ్లే దారిలో పైపులైన్ పగిలిపోవడంతో అక్కడి నుండి వెళ్లే కాలనీ ప్రజలు ఇన్నాళ్లు చాలా తీవ్ర ఇబ్బందులు పడ్డామని మరికొంత చేయాల్సి ఉన్నందున త్వరలోనే పూర్తి చేస్తామని డివిల్పిఓ అనిత పేర్కొన్నారు. శ్రీ సాయి వెంకటేశ్వర ఎన్‌క్లేవ్ రోడ్లు వీధిలైట్లు, మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తుంది. మంగళవారం డీఎల్పీవో అనిత, కార్యదర్శి శారద శ్రీ సాయి వెంకటేశ్వర ఎన్‌క్లేవ్ సందర్శించారు. వీధిలైట్లు తక్షణమే ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పగిలిన పైపులైన్ బాగు చేయాలని ఆదేశించారు.

# బతుకు భారం.. బస్టాండే శరణ్యం

## ముసలితనంలో బాల పోచమ్మ అష్టకష్టాలు

- వయసులో ఉండగా భర్త మృతి
- కాయకష్టంతో కొడుకుని పెంచింది
- మంచంపట్టిన కొడుకు, మనవడు
- చిన్న గుడిసెలో కాళ్ళు చాపేందుకు జాగా లేదు
- దిక్కులేక బస్టాండ్‌లోనే స్థావరం
- ఆపన్నుల కోసం ఎదురుచూపులు

**చిన్నశంకరంపేట, జనవరి 7 ( సిరి న్యూస్) :** చిన్నశంకరంపేట మండల పరిధి ఖాజాపూర్ గ్రామానికి చెందిన బాల పోచమ్మకు చిన్నతనంలోనే పోచయ్యతో వివాహం జరిగింది. తన కొడుకు పోచయ్య చిన్నగా ఉన్నప్పుడే చనిపోయాడు. ఆమె తన భర్త పేరుని కుమారునికి పెట్టుకొని అన్ని తానై జీవించింది. బాల పోచమ్మ రోజు కూలి పనికి చేస్తూ, కూలి పని దొరకనప్పుడు భిక్షాటన చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేది. కుమారుడు పోచయ్యకు సత్తమ్మ అనే మహిళతో వివాహం చేసింది. ఉన్న కొద్దిపాటి స్థలంలో గుడిసె వేసుకొని ఒకవైపు కుమారుని కుటుంబం ఇంకోవైపు బాలపోచమ్మ నివాసం ఉండేవారు. పోచయ్యకు ఇద్దరు కుమారులు బాబు కుమారులు పుట్టడంతో వారిని చూసుకుంటూ కాలం వెలదీస్తూ వచ్చింది. ఇంతలో విధి పగబట్టింది. కుమారుడు పోచయ్య కాలుకు దెబ్బ తగలగా హాస్పిటల్లో చూపించారు. షుగర్ వ్యాధి సోకిందని కాళ్లు మొత్తం చెడిపోయిందని కాలు తొలగించకపోతే ప్రాణానికే ప్రమాదం అని తెలుపడంతో కాలును తొలగించారు. కుమారుడు మంచానికే పరిమితం కావడంతో కుటుంబ భారం బాల పోచమ్మ భార్య సత్తెమ్మ లపై పడింది. వారు కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. చిన్న మనుమడు కుమార్ వృద్ధులైన తల్లిదండ్రులను నాయనమ్మను వదిలేసి ఇంటి నుండి వెళ్లిపోయాడు. పెద్ద మనుమడు బాబు నాయనమ్మ పోచమ్మను చూసు కుంటూ ఉండేవాడు. కొన్ని రోజుల క్రితం బాబు రోడ్డు ప్రమాదంలో గాయపడి కాళ్లు విరిగిపోవడంతో మంచానికే పరిమితమయ్యాడు. ఉన్న చిన్నపాటి గుడిసెలో కాలు పోయిన కుమారుడు మనుమడు బాబులు మాత్రమే ఉండటానికి వీలుంది. చేసేది లేక బాల పోచమ్మ స్థానికంగా ఉన్న బస్టాండ్లో నివసిస్తూ కాలం వెళ్లదీస్తుంది. అంగవైకల్యంలో ఉన్న కుమారుడు పోచయ్యకు తనకు పింఛన్ రాకపోవడంతో బ్రతకడానికి ఇబ్బందులు పడుతున్నామని ఆమె ఆవేదనతో తెలిపింది. ప్రభుత్వం తనను ఆదుకోవాలని ఆ వృద్ధురాలు కోరింది. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నామని, ఉండటానికి చిన్నపాటి గుడిసె తప్ప ఏమీ లేదని అధికారులు దయతలచి ఆదుకోవాలని ఆమె కోరుతుంది. తనకు తన కుమారుడికి పింఛన్ మంజూరు చేయాలని ఆమె రోదిస్తూ కోరింది.



# జాతీయ రాజకీయాల్లో..

# తెలంగాణ తేజం 'సంతోష్ కోల్ కుంద '

## వికారాబాద్ నుంచి ఢిల్లీ స్థాయికి...

- జార్ఖండ్ లో అధికారంలోకి రావడంలో కీలకపాత్ర పోషించిన సంతోష్ కోల్ కుంద
- కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు యూనివర్సిటీ అండ్ బై డైవర్సిటీ పేరుతో సైకిల్ యాత్ర
- రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో కీలక పాత్ర





(ప్రత్యేక ప్రతినిధి సిరి న్యూస్)

కాంగ్రెస్ సిద్ధాంత ప్రచారం, అమలులో అలుపెరుగని బాటసారి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మారుమూల ప్రాంతంలో జన్మించి ఉన్నత విద్యనభ్యసించి జాతీయ స్థాయికి ఎదిగాడు. వారసత్వంగా వచ్చిన రాజకీయాలపై మక్కువ పెంచుకున్న ఆయన కాంగ్రెస్ పార్టీ సుశీక్షితుడైనా సైనికుడిగా పని చేస్తూ జాతీయ స్థాయిలో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాల్లో తనదైన పాత్రను పోషిస్తున్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు యూనిటీ ఇన్ డైవర్సిటీ( భిన్నత్వంలో ఏకత్వం) కిలోమీటర్ల మేర సైకిల్ యాత్ర చేపట్టి, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుంచి ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయనే వికారాబాద్ జిల్లా  ధరూర్ మండలం తడిగోపుల గ్రామానికి చెందిన సంతోష్ కోల్ కుంద... ఆరుణ దేవి, సంగమేశ్వర్ దంపతులకు 1981లో జన్మించారు. ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేసి, రాష్ట్ర, జాతీయ రాజకీయాలపై పట్టు పెంచుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్ఎం పూర్తి చేసిన సంతోష్, అనంతరం సల్సార్ యూనివర్సిటీ నుంచి మీడియా 'లా'స్ పీజీ డిప్లొమా, హైదరాబాద్ యూనివర్సిటీ నుంచి గవర్నెర్స్ పీడీ డిప్లొమా పూర్తి చేశారు. రాజకీయ పరిజ్ఞానాన్ని సముపార్జించడంతో పాటు హిందీ, ఇంగ్లీష్ భాషల నైపుణ్యాలను కల్గి ఉండటంతో ఏ రాష్ట్రంలోనైనా కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు అప్పగించినా విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఏ ఎండకు ఆ గొడుగు పట్టడం, ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలే లక్ష్యంగా పార్టీ మారడం నేటి రాజకీయ నేతలకు ఉన్న లక్షణం. కానీ తాత, తండ్రి కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తూ వచ్చారు. అదే దారిలో సంతోష్ పయనిస్తూ ఆది నుంచి కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తూ అంచెలంచెలుగా ఎదిగారు. కాంగ్రెస్ పార్టీ ఆలోచనా సరళినీ ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి, ప్రజల బాధలు, అవసరాలను తీర్చడం కోసం రాజకీయ పరంగా విధానపరమైన నిర్ణయాలను ప్రభావితం చేస్తున్నారు. ఎన్ఎస్ యూఐ జిల్లా కార్యదర్శి నుంచి మొదలైన ప్రస్థానం కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పని చేస్తుండటంతో ఆయనను పార్టీ అధిష్టానం 2004-05లో రంగారెడ్డి జిల్లా ఎన్ఎస్ యూఐ ప్రధాన కార్యదర్శి బాధ్యతలకు ఎంపిక చేసింది. అక్కడి నుంచి మొదలైన ప్రస్థానం జాతీయ స్థాయికి చేరింది. 2005-2010 వరకు ఎన్ఎస్ యూఐ రంగారెడ్డి ఉపాధ్యక్షుడిగా, 2008 - 2017 వరకు ఉస్మానియా యూనివర్సిటీ ఎన్.ఎస్ యూఐ ఉపాధ్యక్షుడిగా పని చేశారు. 2010 నుంచి 2013 వరకు యూత్ కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా ఎంపికయ్యారు. 2013లో జాతీయ యూత్ కాంగ్రెస్ ఆఫీస్ బేరర్ గా ఎంపిక చేసిన సందర్భంగా ప్రొబేషనరీ పీరియడ్ గా నిర్ణయించి, ఛత్తీస్ గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో బస్తర్ లోక్ సభ, పాలెం విధానసభ ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించారు.  ఆ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించడంతో 2014-2019 వరకు జాతీయ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి హోదాలో ఛత్తీస్ గఢ్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, అండమాన్ నికోబార్, సిక్కిం ఇంచార్జ్ గా నియమించారు. 2022లో జరిగిన ఏఐసీసీ సంస్థాగత ఎన్నికల్లో ఏపీఆర్వో బాధ్యతలను అప్పగించారు. సెప్టెంబరు 2022 నుంచి ఆగస్టు 2024 వరకు యూత్ కాంగ్రెస్ శిక్షకుడిగా అధిష్టానం నియమించింది. రాహుల్ గాంధీ గారు చేపట్టిన భారత్ జోడో యాత్రలో  కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పూర్తి స్థాయిలో పాల్గొని యాత్ర విజయవంతం అవ్వడంలో తనవంతు కృషి చేశారు. గత నెలలో జరిగిన జార్ఖండ్ ఎన్నికల్లో వార్ రూమ్ ఇంఛార్జ్ గా సమర్ధవంతంగా పని చేసి అధికారంలోకి తీసుకరావడంలో కీలకంగా పనిచేయడంతో అధి ష్టానం నుండి ప్రశంసలు అందుకున్నారు.

### రాజకీయంతో విధానపరమైన నిర్ణయాలు..

రాజకీయం అంటే అధికారం ఒక్కటే కాదు. ప్రజలతో మమేకం కావడంతో వాళ్ల కష్ట, నష్టాలు తెలుస్తాయి. తద్వారా విధానపరమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం లభించింది. బస్తర్ జిల్లాలో ఇంచార్జ్ గా పనిచేసినప్పుడు అక్కడ వరిని పండించే రైతుల నుంచి మద్దతు ధర పెంచాలని డిమాండ్ ను గుర్తించాం. దీనిపై లోతుగా అధ్యయనం చేసి, ఎన్నికల మ్యానిఫెస్టోలో మద్దతు ధర రూ.2500 పెట్టించినట్టు తెలిపారు. ఇలాంటి నిర్ణయాలు ఎన్నో జరగడం మూలాన ప్రజలకు మేలు జరిగిందన్నారు. బస్తర్ జిల్లా వాసులు రంగారెడ్డి జిల్లాలోని తాలాబాద్, తాండూర్ లో పని చేస్తున్నారు. అక్కడి పరిస్థితులను అధ్యయనం చేసేందుకు వారితో కలిసి బస్సుల్లో ప్రయాణం సాగించా. మా తాత, తండ్రి కాంగ్రెస్ పార్టీ కోసం పని చేశారు. మా తండ్రి కూడా సర్పంచ్ గా కాంగ్రెస్ మద్దతుతో ఎన్నికయ్యారు. వారి చూపిన బాటలోనే కాంగ్రెస్ పార్టీకి పని చేస్తున్నాను. పేదరికాన్ని నిర్మూలించాలి, దేశాన్ని అభివృద్ధి చేయాలని, పూర్తి స్థాయిలో లౌకిక దేశ నిర్మాణం జరగాలన్న కాంగ్రెస్ పార్టీ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నాను. భవిష్యత్ లో కూడా పార్టీ అధిష్టానం ఏ బాధ్యతలను అప్పగించిన శక్తివంచన లేకుండా నిర్వర్తిస్తూ దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి జరిగే పని చేస్తానన్నారు.



# నాయి బ్రాహ్మణ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించిన నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్**



**సంగారెడ్డి, జనవరి 7 (సిరిన్యూస్):** నాయీ బ్రాహ్మణ కుల వృత్తిపై కేవలం నాయీ బ్రాహ్మణులకే హక్కును కల్పించాలని నాయీ బ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని మంజీరా నగర్ విద్యుత్ శాఖ యూనియన్ కార్యాలయాలో జిల్లా అధ్యక్షులు మామిళ్ళ నాగభూషణం అధ్యక్షతన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్, కార్యదర్శి రమేష్, కార్మిక శాఖ అధికారి యాదయ్య, మాజీ తాసిల్దార్ కిష్టయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాల్వాయి శ్రీనివాస్ మాట్లాడుతూ.. క్షౌర వృత్తి అనేది వంశపారంపర్యంగా వస్తున్నదని అన్నారు. కార్పొరేట్ సంస్థలను క్షౌర వృత్తిలోకి రాకుండా నియంత్రించి తమ కులవృత్తిని కాపాడి, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు దోహదపడాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శివకాంతం, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారామ్, ముఖ్య సలహాదారులు సాయినాథ్, కోశాధికారి సత్యం, ఉపాధ్యక్షులు వీరన్న, వీరభద్ర అంజయ్య, మురళి, రవి, లక్ష్మణ్, మురళి, ప్రసాద్, చేర్యాల ఆంజనేయులు, పుల్కల్ అధ్యక్షులు హరీష్, చౌట్కూర్ అధ్యక్షులు గంగారం, సంగారెడ్డి మండల అధ్యక్షులు సాయినాథ్, కంది శ్రీకాంత్ మునిపల్లి నాగేష్, ఝర సంఘం సుభాష్, గుమ్మడిదల నర్సింలు, పటాన్చెరు రుకుమయ్య, సదాశివపేట్ రవి, కొండాపూర్ గోవర్ధన్, హత్నూర బిక్షపతి, లింగయ్య, మండల సభ్యులు శంకర్, రుక్మయ్య, వెంకటేశం, వట్టిపల్లి వీరయ్య, మండల అధ్యక్షులు, కార్యదర్శులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ముగ్గుల పోటీలు



**పెద్ద శంకరంపేట, జనవరి 7 (సిరి న్యూస్):** రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా పెద్ద శంకరంపేట లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన ముగ్గుల పోటీలు అందరిని అలరించాయి. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ప్రతి ఒక్కరు రహదారి నిబంధనలు పాటించాలని కోరుతూ వివిధ రకాల ఆకృతులతో అందంగా ముగ్గుల ను వేశారు. ముగ్గులలో విద్యార్థులు వేసిన రంగులుతో పాటు ముగ్గులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశం, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# చేగుంట మండల అభివృద్ధికి నిధులు

- మంత్రి కొండా సురేఖ సహకారంతో రూ. 2కోట్లు మంజూరు
- దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**చేగుంట, జనవరి 7 (సిరి న్యూస్):** మెదక్ జిల్లా చేగుంట మండలనికి జిల్లా ఇంచార్జ్ మినిస్టర్ కొండా సురేఖ సహకారంతో మండలానికి రెండు కోట్లు రూపాయలు మంజూరు అయ్యాయని మంగళవారం మీడియా సమావేశంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఇబ్రహీంపూర్కు రూ.20లక్షలు,కిష్టపూర్కు రూ. 20లక్షలు, జేత్రం తాండ రూ.25లక్షలు, సోమ్లా తండా రూ.13 లక్షలు, గొల్లఅని పల్లి రూ.7లక్షలు, మక్కా రాజ్ పేట్ రూ.15లక్షలు, రెడ్డి పల్లి రూ.10 లక్షలు,కొండా పూర్ 15లక్షలు, పొలం పల్లి 5లక్షలు మంజూరైనట్లు వెల్లడించారు, ఈ కార్యక్రమం నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు మసాయి పేట్ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ ముజామిల్, ఓబీసీ సెల్ అధ్యక్షులు ఆంజనేయులు, ఎస్సి సెల్ అధ్యక్షులు నర్సిములు, ఫిషర్ అధ్యక్షులు సోమా వెంకటేష్, కిసాన్ సెల్ చౌదరి శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్, మాజీ సర్పంచ్ కాషాబోయిన భాస్కర్, యూవ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, సాయికుమార్ గౌడ్, సతీష్ కుమార్, వివిధ గ్రామాల అధ్యక్షులు, సినియర్ నాయకుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో

# తక్కువ పెట్టుబడి.. అధిక లాభాలు

### శివంపేట్ మండల వ్యవసాయ అధికారిని లావణ్య



**శివంపేట్ జనవరి 7 (సిరి న్యూస్):** తక్కువ పెట్టుబడి, శ్రమతో కూడిన ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు సాధించవచ్చని శివంపేట్ మండల వ్యవసాయ అధికారిని లావణ్య వివరించడం జరిగింది. మంగళవారం స్థానిక మల్లుపల్లి గ్రామంలో ఆయిల్ ఫామ్ సాగులో భాగంగా మొక్కలు నాటారు నాలుగో సంవత్సరం నుండి నిరంతర దిగుబడి వస్తుందని.. 10 నుండి 12 టన్నుల దిగుబడి సాధించవచ్చు అని అన్నారు. ప్రస్తుత టన్ను ఆయిల్ ఫామ్ ధర 21 వేలు ముందు ముందు వచ్చే రోజుల్లో ధర పెరిగే అవకాశం ఉంది మరియు మొక్కకి మొక్కకి 9 మీటర్ల దూరం ఉంటుంది కాబట్టి అంతర పంటగా ఇతర ఆరుతడి పంటలు వేసుకోవచ్చుకాబట్టి రైతులందరూ సాంప్రదాయ పంటలను వదిలి ఫామాయిల్ సాగు చేసుకోగలరని మండల వ్యవసా య అధికారి వివరించారు. ఈ కార్యక్రమంలో శివంపేట్ మండల వ్యవసాయ వ్యవసాయ అధికారిని లావణ్య వ్యవసాయ విస్తరణ అధికారిని భువనేశ్వరి, ఫామ్ ఆయిల్ కంపెనీ ప్రతినిధి అజయ్ పాల్గొన్నారు.

# చెత్తకుప్పలతో దుర్వాసన



**ఘరాసంగం జనవరి 7 (సిరి న్యూస్)** మండల పరిధిలోని చిలేమామిడి గ్రామంలో క్రీడ ప్రాంగణం ముందు జీర్ల పల్లి గ్రామం వైపు వెల్లె రోడ్డు పక్కన చెత్త కుప్పల నిల్వలు పేరుకుపోయాయి. దీంతో చుట్టు పక్కల ఇండ్లల్లో నివసించే ప్రజలకు, ఆ రోడ్డు మార్గాన వెళ్లే బాటసారులకు వాహనదారులకు దుర్వాసన వెదజల్లడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పక్కన చెత్త నిల్వ కుప్పలు తొలగించేలా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## నూరుశాతం పూర్తి దిశగా

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే

### పటాన్చెరు ఎంపీడీవో యాదగిరి



**పటాన్చెరు, జనవరి 7 (సిరి న్యూస్)** నిరుపేదల సొంతింటి కలలను సాకారం చేయాలన్న సమున్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల సర్వే కార్యక్రమం పటాన్చెరు మండలంలో 95% పూర్తయిందని, నేటితో 100% పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని పటాన్చెరు ఎంపీడీవో యాదగిరి తెలిపారు. మంగళవారం పటాన్చెరు మండల పరిధిలోని ఇస్నాపూర్, రుద్రారం గ్రామాలలో ఇళ్ల సర్వేన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్చెరు మండల పరిధిలోని 14 గ్రామాల పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం 12498 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మంగళవారం వరకు 11, 891 దరఖాస్తుల సర్వే పూర్తయింద ని, మిగిలిన 607 ఇళ్ల సర్వే ను నేటితో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి హరిశంకర్ గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శులు రాజ్ కుమార్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## పోచమ్మ గుడి నిర్మాణ పనులను పరిశీలించిన

# జిన్నారం మాజీ జడ్పీటీసీ



**బొల్లారం, జనవరి 07 (సిరి న్యూస్ ):** బొల్లారం మున్సిపల్ పరిధిలో గల 19 వ వార్డు పోచమ్మ బస్తీ లో గల పోచమ్మ గుడి నిర్మాణ పనులను జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి పరిశీలించారు. గుడి నిర్మాణ పనులు తొందరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు స్థానిక కౌన్సిలర్ సంధ్య జైపాల్ రెడ్డి, కె.రాజి రెడ్డి,వి.హనుమంత్ రెడ్డి, కె.కృష్ణ రెడ్డి , తూపల్లి కిరణ్ కుమార్ రెడ్డి ,నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో..
# ఇద్దరికి జైలు శిక్ష, జరిమానా

**సిద్దిపేట, సిరి న్యూస్:** వాహన తనిఖీల్లో భాగంగా పలువురికి జైలు, జరిమానా విధించడం జరిగిందని సిద్దిపేట ట్రాఫిక్ ఎన్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో, రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 09, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సిద్దిపేట సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి 09 మందికి ₹ 19,000/-వేల రూపాయల జరిమాన విధించారు. ఒక వ్యక్తికి మూడు రోజులు, మరో వ్యక్తికి ఐదు రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రాజీవ్ రహదారి పొన్నాల చౌరస్తా వద్ద సీట్ బెల్ట్ గురించి సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ అవగాహన కల్పించారు. సీట్ బెల్ట్ పెట్టుకోకుండా డ్రైవింగ్ చేయుచున్న వారికి గులాబీ పువ్వులు ఇచ్చి సీట్ బెల్ట్ పెట్టుకోవాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ మాట్లాడుతూ.. నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించుకొని వాహనాలు డ్రైవ్ చేయాలని సూచించారు. సీట్ బెల్ట్ పెట్టుకోకుండా డ్రైవింగ్ చేసేటప్పుడు ఏదైనా ప్రమాదం జరిగితే బెలూన్స్ ఓపెన్ కావు అప్పుడు తీవ్ర గాయాలు లేదా చనిపోయే అవకాశం ఉంటుంది. సీట్ బెల్ట్ పెట్టుకుని డ్రైవ్ చేయాలని వాహనదారులకు అవగాహన కల్పించారు. డ్రైవర్ కాకుండా పక్కన కూర్చున్న వారు కూడా సీటు బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు.

# కొల్చారం పీహెచ్‌సీలో ఆశాడే

## మహిళలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహణ



**కొల్చారం, జనవరి 7 (సిరి న్యూస్):** కొల్చారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నాడుఆశా డే కార్యక్రమంలో భాగంగా. మహిళలకు చట్టాల గురించి అవగాహన కార్యక్రమం. నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.మహిళా శిశు సంక్షేమ శాఖ మెదక్ ఆధ్వర్యంలో మహిళా సాధికారిక కేంద్రం,మిషన్ శక్తి, జెండర్ స్పెషలిస్ట్ నాగమణి, మాట్లాడుతూ వర్క్ ప్లేస్ అరేంజ్మెంట్, వరకట్న వేధింపులు లైంగిక వేధింపులు చైల్డ్ మ్యారేజ్ గురించి ఆశ మహిళలకు వివరించారు. మరియు పోక్సో యాక్ట్ గురించి. వివరిచ్చారు అత్యవసర సమయంలో పోలీస్ వివిధ శాఖల అధికారుల. ఫ్రీ నెంబర్స్ 181,1098, 100 అత్యవసరంలో ఉపయోగించుకోవాలని, సేఫ్ టచ్, అన్‌సేఫ్ టచ్ గురించి, అలాగే ప్రాథమిక వైద్య అధికారి.రమేష్ నాయక్ మాట్లాడుతూ.సైబర్ క్రైమ్ గురించి, సుకన్య సమృద్ధి యోజన స్కీమ్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు మహిళా సాధికారత టీమ్ జెండర్ స్పెషలిస్ట్ నాగమణి, & ఫైనాన్షియల్ లెటర్స్ రమేష్ మరియు డా. రమేశ్ , డా. సారిక ఎంఎల్‌హెచ్‌పీ, మదన్మోహన్ ఎంపి హెచ్ ఈఓ,ఏసు మని పిహెచ్ఎన్ , మార్త సూపర్వైజర్, ప్రియాంక గ్లోరీ ఎంఎల్ హెచ్‌పీ ఆరోగ్య సిబ్బంది, పాల్గొన్నారు.

# ఎస్‌జిఎఫ్ సాఫ్ట్ బాల్ జట్ల ఎంపిక

## 16 మంది బాలురు,16 మంది బాలికలను తుది జట్టుకు ఎంపిక చేశాం

### జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి గంగాల రమేష్



**మాసాయిపేట జనవరి 7 (సిరి న్యూస్)** మెదక్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో లో ఉమ్మడి మెదక్ జిల్లా అండర్ 14 బాల బాలికల సాఫ్ట్ బాల్ జట్ల ఎంపిక స్థానిక ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించినట్లు మెదక్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి గంగాల రమేష్ తెలిపారు.ఈ ఎంపిక ప్రక్రియలో ఉమ్మడి మెదక్ జిల్లా నుండి సుమారు 40 బాలురు, 30 మంది బాలికలు హాజరయ్యారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనపర్చిన 16 మంది బాలురు, 16 మంది బాలికలను తుది జట్టుకు ఎంపిక చేశా మని తెలిపారు.ఈ జట్లు మెదక్ జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ అండర్ 14 బాల బాలికల చాంపియన్షిప్ పోటీలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో మాసాయిపేట స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ ధర్మ పురి గారు, వ్యాయామ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనాగరాజు గారు, స్థానిక ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీ శ్యాం సుందర్ శర్మ గారు , పద్మ గారు, రాజ్ కుమా ర్ గారు,కోచ్ రేణుక గారు మరియు వివిధ పాఠశాల నుండి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన

# ట్రైనీ కలెక్టర్ మనోజ్



**ఝరాసంగం జనవరి 7 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని పలు గ్రామాలను కొన్ని రోజుల తర్వాత సందర్శించి ఆ గ్రామాలలో నెలకొన్న సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందని సంగారెడ్డి జిల్లా ట్రైన్ కలెక్టర్ మనోజ్ అన్నారు. మంగళవారం నాడు మండల కేంద్రమైన ఝరాసంగం తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ట్రైన్ కలెక్టర్ మాట్లాడుతూ తాను శిక్షణ పై ఇక్కడికి రావడం జరిగిందని, నెల రోజులపాటు ఇక్కడే పని చేయడం జరుగుతుందన్నారు. 2022-2023 బ్యాచ్‌కు చెందిన ట్రైన్ కలెక్టర్ ను అన్నారు. ఈ ప్రాంతం ఎంతో ప్రశాంతంగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన



**వెల్దుర్తి , జనవరి 7(సిరి న్యూస్):** రోడ్డు భద్రతా, సిగ్నలింగ్ వ్యవహారాలపై వెల్దుర్తి జెడ్పీ హై స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం రోడ్డు భద్రతపై మంగళవారం అవగాహన కల్పించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు భద్రతా నియమాలు, రోడ్డు భద్రతకు సంబంధించిన గుర్తులు / చిహ్నాలపై రంగోలి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, నవనీత, అమూల్య, రాధికా, ఇంకా ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి

# నిరంతర కృషి

## మెదక్ జిల్లా ఎస్ టి యూ అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్

**పెద్ద శంకరంపేట, జనవరి 7( సిరి న్యూస్):** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎస్టీ నిరంతరం కృషి చేస్తుందని మెదక్ జిల్లా ఎస్టీయూ అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పోచయ్య లు అన్నారు. మంగళవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మూసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్టీయూ రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు బి శ్రీనివాస్, మండల విద్యాధికారి వెంకటేశం చేతుల మీదుగా ఎస్ టి యు నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఎస్టీయూ సంఘం ఉద్యమాల ద్వారానే పోరాటాలు కొనసాగిస్తూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. ఎస్ టి యు మండల అధ్యక్షులు నందయ్య గారి శ్రీనివాస్, బాధ్యులు రాధా కిషన్, కుమార్, అశోక్ రెడ్డి, ఆనంద్, వెంకట్ , శేఖర్ గౌడ్, అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సాయిలు కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**నారాయ ణ ఖేడ్, జ న వ రి 7 (సిరిన్యూస్) :** కల్హేర్ మండలం ఖానాపూర్ (కే) గ్రామానికి చెందిన చాకలి సాయిలు ఇటీవల మరణించారు. కాగా, విషయాన్ని తెలుసుకొని నారాయణఖేడ్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఎం. భూపాల్ రెడ్డి బాధితుల ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆ కుటుంబాన్ని ఓదార్చారు. ఈ మేరకు భూపాల్ రెడ్డితో పాటు తాజా మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, నాయకులు నర్వ బాలరాజు, ఉప్పరి మోహన్, వడ్ల బ్రహ్మం, హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిర్గాపూర్‌కు 108 అంబులెన్స్ కేటాయింపు

**అంబులెన్స్ ఇవ్వడం పట్ల బీజేపీ నాయకులు అరుణ్ రాజ్ శేరికర్ హర్షం**



**నారాయణఖేడ్, జనవరి 7 (సిరి న్యూస్)** సిర్గాపూర్ మండలానికి నూతనంగా 108 అంబులెన్స్ కేటాయించడంపై బీజేపీ సీనియర్ నాయకులు అరుణ్ రాజ్ శేరికర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గంలో సిర్గాపూర్ మండలం ఏర్పాటు నుండి ఇప్పటివరకు 108 అంబులెన్స్ లేకపోవడంతో మండలం ప్రజలకు అత్యవసర సమయాల్లో ఇబ్బందులు ఏర్పడ్డాయని ఆయన అన్నారు. ఈ మేరకు అంబులెన్స్ కోసం తాము పోరాటం చేసామని గుర్తు చేశారు. ప్రభుత్వం స్పందించి అంబులెన్స్ ఇవ్వడం పట్ల మండల ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

## రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన

**జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి**



**నారాయణఖేడ్, జనవరి 7 (సిరి న్యూస్)** నారాయణఖేడ్ జంట గ్రామమైన మంగల్ పేట, వెంకటేశ్వర గుడి నుండి ఆర్టిసి డిపో, డీఎస్పీ కార్యాలయం సమీపంవరకు చాంద్ ఖాన్ పల్లి, నుండి కంగ్టి రోడ్డు వరకు ఈ లింకు రోడ్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ నిర్మాణం పనులకు ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి శంకుస్థాపన పనులు చేపట్టారు. ఈ లింకు రోడ్ల నిర్మాణ పనులు చకచకా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా లింకురోడ్ల నిర్మాణ పనులను జిల్లా కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ లు మంగళవారం పరిశీలించారు. జెసిబి తోపనులు జరుగుతున్న తీరును వారు పరిశీలించారు. వారి వెంట కౌన్సిలర్ నర్సింలు, రామకృష్ణ, మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి, నాయకులు నగేష్, జ్ఞానేశ్వర్, రైతులుఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**నారాయణఖేడ్ , జనవరి 7 (సిరీ న్యూస్)**: నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలానికి చెందిన బాలయ్య భార్య శేకవ్వకు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశాల మేరకు రూ. 45 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే సోదరుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి అందించారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి, వారితో పాటు వీర్ శెట్టి, నాగరాజు, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పు చేయనప్పుడు కేటీఆర్ కోర్టుకు ఎందుకు వెళ్లడం

**ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో పూర్తిగా భూస్థాపితం అయింది**

**ఆ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం అనేది కలే**

**తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన కొనసాగుతుంది**

**ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నా టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రం**



**రామయంపేట జనవరి 7 (సిరి న్యూస్:)** మెదక్ జిల్లా రామయంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రం గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్వాష్ పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసిందన్నారు.తప్పు చేయనప్పుడు కోర్టుకు ఎందుకు వెళ్లడం అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై అవాకులు చెవాకులు పేల్చడం ఎంతవరకు సమంజసం అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమిపాలు కావడంతో వారి ఆశలు అడియాసలు అయ్యాయన్నారు.ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో పూర్తిగా భూస్థాపితం అయిందన్నారు. ఆ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం అనేది కలగానే మిగిలిపోతుందన్నారు. అధికారం కోల్పోయామనే అక్కసుతో కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని మండిపడ్డారు. రాజకీయ లబ్ధి కోసం గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని అన్నారు.తెలంగాణను ఇచ్చిన పార్టీ రుణం తీర్చుకునేందుకు ప్రజలు కాంగ్రెస్ కు అధికారం కట్టబెట్టారని అన్నారు.దేశానికి, రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీయే శ్రీరామరక్ష అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన కొనసాగుతుందని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని ఆయన అన్నారు.రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం రూ. 500కే గ్యాస్ సిలిండర్, ప్రతీ పేద కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, ఇందిరమ్మ ఇండ్లు వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు.త్వరలోనే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి 12 వేల రూపాయల సాయం అందజేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని పేర్కొన్నారు.గతంలో రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, ఏ పాలకులు చేయని అప్పులను బిఆర్ఎస్ పార్టీ చేసి గతంలో 8 లక్షల కోట్ల అప్పులు చేసిన ఘనత మీకే దక్కిందన్నారు. అసలు, వడ్డీ కలిపి నెలకు 6500 కోట్లు చెల్లించవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో కూడా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని తెలిపారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చలేదని,బీఆర్ఎస్ పాలనలో ప్రగతి భవన్, సచివాలయంలోనికి పోలేని పరిస్థితులు ఉండేవన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు విప్లవ కుమార్, మామిడి సిద్ధ రాములు, తౌర్య నాయ క్, ఎర్రం సత్యం,బొట్ల బాబు,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

**తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్**



**రామయంపేట జనవరి 7 (సిరి న్యూస్)** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో ఓబీసీ నాయకులు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరిట ప్రకటించిన పథకాలు అమలు చేయాలని కోరుతూ మండల తహసిల్దార్ రజనీకుమారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన కుటుంబ సర్వే పేరిట రాష్ట్ర ప్రజలను అయోమయానికి గురిచేసిందన్నారు.కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరిట బీసీలకు ప్రకటించిన పథకాలు ఏమైనా అమలు చేశారా. ఈరోజు రామాయంపేట మండలంలో ఓబీసీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బీసీలకు రాష్ట్రప్రభుత్వం 42% రిజర్వేషన్ ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థ ఎన్నికలకు సిద్ధం కావాలని మా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు వెల్లడించారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్,మండల ఓబిసి మోర్చా అధ్యక్షులు బక్కయ్య గారి యాదగిరి,సీనియర్ నాయకులు వెలుముల సిద్దరాములు,ఎర్రం శ్రీనివాస్ ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు వెలుముల రమేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షుడు నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి శీలం అవినాష్ రెడ్డి, సందీప్,నితిన్ పాల్గొన్నారు.

## చైనా మాంజ నిషేదించాం

**ఎస్.ఐ టి. నరేష్**



**ఘరాసంగం జనవరి 7 (సిరిన్యూస్):** సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగి అమ్మకందారుల అందరికీ తెలంగాణ ప్రభుత్వం ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ 1986 సెక్షన్ 5 ప్రకారం చైనా మాంజాను నిషేధించడం జరిగిందని ఎస్.ఐ టి. నరేష్ అన్నారు. మంగళవారం మండల పతంగి అమ్మకల షాపులతను పోలీస్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాప్ యజమానులతో మాట్లాడుతూ చైనా మంజను అమ్మినచో ఈ చట్టం ప్రకారం ఐదు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల వరకు జరిమానాతో పాటు వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972 ప్రకారం సెక్షన్ 51 ప్రకారం ఏడు సంవత్సరాల జైలు శిక్ష, పదివేల రూపాయలుజరిమానా కలదు అన్నారు.




# రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో మనోళ్లు

- స్వయం చాలక నీటి పారుదల రోబో విధానం నమూనాను తయారు చేసిన దుంపల సిరి


**మాసాయిపేట జనవరి 7 సిరి న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల లోని ఎస్వీకేఎం స్కూల్లో ఈనెల 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు జరుగుతున్న రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాసాయిపేట విద్యార్థిని దుంపల సిరి బంగారు, గైడ్ టీచర్ ఆంజనేయులు సహకారంతో స్వయం చాలక నీటి పారుదల రోబో విధానం తో ఇంటి వద్దనే ఉండి పంటలకు సాగునీరు అందించే నమూనాను ప్రదర్శిస్తున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మపురి ఒక ప్రకటనలో తెలిపారు. వీరికి పాఠశాల ఉపాధ్యాయ బృందం, సైన్స్ ఉపాధ్యాయులు రంగారెడ్డి రాష్ట్రస్థాయిలో మంచి ప్రదర్శన కనబరిచి జాతీయస్థాయికి ఎన్నిక కావాలని కోరుకుంటున్నాము అని తెలిపారు.



# విద్యుదాఘాతంతో గేదె మృతి

**చిలిపిచేడ్ జనవరి 7 (సిరి న్యూస్):** విద్యుదాఘాతంతో గేదె మృతి చెందిన ఘటన చిట్కుల్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. కస్తూర్బా గాంధీ పాఠశాల సమీపంలో 1100 కేవీ కరెంటు తీగ తెగి పడటంతో ప్రమాదవశాత్తు గేదె మృతి చెందింది. గేదె మల్లె గారి బాలామణి అనే మహిళా రైతుకు చెందిన పాడి గేదె కావడంతో, సదరు మహిళ అక్కడికి వచ్చి గేదె మీదపడి బోరున విలపించారు. ఎంతో కష్టపడి ఈ గేదెను పెంచుకుంటున్నామని, సుమారు రూ.70 వేల విలువ గల పాడి గేదె మృతి చెందిందని ఆమె పేర్కొన్నారు. ఈ విపత్కర పరిస్థితి నుంచి ప్రభుత్వం ఆదుకోవాలని బాలామణి విజ్ఞప్తి చేశారు. విద్యుత్ తీగ తెగిపడిన సమయంలో ఎవరు లేకపోవడం వల్ల పెను ప్రమాదం తప్పినట్టు స్థానికులు పేర్కొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో.. పోటీ చేస్తా!



- నాపై ప్రజలకు విశ్వాసం ఉంది.. నేను హార్డ్‌వర్క్ చేస్తానని నమ్ముతున్నారు
- నేను గెలిస్తే పట్టణాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా
- సిరి ప్రతినిధితో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నవీన్ కుమార్ ముఖాముఖి

ప్రజా సేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి

నాకు యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉంది

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈసారి పోటీ చేస్తానని.. గెలుపొందిన తరువాత చేపట్టే పనులను సైతం ముందుగానే ప్రణాళిక రూపొందించుకోవడం జరిగిందని చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నవీన్ కుమార్ తెలిపారు.. బుధవారం ఆయన సిరితో ముఖాముఖిలో మాట్లాడారు..

-చేగుంట, జనవరి 7 (సిరి న్యూస్)

**సిరి ప్రతినిధి: మీ రాజకీయ ప్రస్తావన ఎలా మొదలైంది?**

**నవీన్ కుమార్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంత్రిగా పని చేసినటువంటి చెరుకు ముత్యం రెడ్డి శిష్యుడిగా నా రాజకీయ ప్రస్థానం మొదలైంది.

**సిరి ప్రతినిధి: ప్రస్తుతం మీరు మండల ప్రెసిడెంట్ గా ఉన్నారు కదా.. మీ కార్యకర్తలు, మీ నాయకత్వంపై సంతృప్తికరంగా ఉన్నారా..?**

**నవీన్ కుమార్ :** ఉన్నారు. మా మండల పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు అందరం కలిసి మెలిసి ఉంటాం. మండలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నాం. స్థానిక సంస్థల ఎన్నిల్లో వందశాతం ఫలితాలు సాధిస్తాం.

**సిరి ప్రతినిధి: మీ పదవి కాలం లో సంతృప్తి ఇచ్చిన అంశం?**

**నవీన్ కుమార్ :** మండలం ఉన్న ప్రభుత్వ పాఠశాల లో , చేగుంట, నర్సింగ్ లలో సిఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంప్యూటర్ లు ఇవ్వడం నాకు సంతృప్తినిచ్చే అంశం

**సిరి ప్రతినిధి: మీ పట్టణం లో ఇంకా చేయాలిసిన పనులు ఏమిటి?**

**నవీన్ కుమార్ :** నా దృష్టిలో ఉన్నవయితే కూరగాయల మార్కెట్ , డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలి.

**సిరి ప్రతినిధి: వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారా, చేస్తే మీ ఎజెండా ఏమిటి?**

**నవీన్ కుమార్ :** వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తాను.నేను కాంగ్రెస్ పార్టీ లో ఉన్నాను. రాష్టం లో అధికారం కూడా కాంగ్రెస్ పార్టీ ఉంది. అది నాకు కలిసొచ్చే అంశం. అంతే కాకుండా మా చెరుకు శ్రీనివాస్ అన్న సహకారం ఉంది. నేను గెలిస్తే పట్టణాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా.

**సిరి ప్రతినిధి: మిమ్మల్ని ఎందుకు ప్రజలు గెలిపించాలి?**

**నవీన్ కుమార్ :** పట్టణం లో, మండలం లో నవీన్ మంచి హార్డ్ వర్క్ చేస్తాడు అనే నమ్మకం ప్రజల్లో ఉంది., యూత్ ఫాలోయింగ్ ఉన్న నాయకుడిని, నాపై ప్రజల్లో విశ్వాసం ఉంది.

**సిరి ప్రతినిధి: ప్రస్తుతం ప్రభుత్వ పాలనా పై మీ అభిప్రాయం?**

**నవీన్ కుమార్ :** చాలా బాగుంది. ఎన్నికల హామీ లో ఇచ్చిన ప్రభుత్వం 6 హామీలు అమలు చేసింది. రాబోయే రోజులలో ఇంకా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతాయి.

# డైట్ మెనూ పాటించాలి

- విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి
- సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్

**సిద్ధిపేట, జనవరి 7 సిరి న్యూస్ :** సిద్ధిపేటరెసిడెన్షియల్ పాఠశాలలో నాణ్యమైన భోజనం అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో ముస్తాబాద్ చౌరస్తా వద్దనున్న మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో డైట్ మెనూ ప్రకారం మంగళవారం విద్యార్థులకు పెట్టాల్సిన వంటలను వంట చేయలేకపోవడం పట్ల నిర్లక్ష్యం వహించిన వార్డెన్ కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగాసిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ మాట్లాడుతూ వార్డెన్ కాంట్రాక్టర్ కావాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నామ్ చేసేలా కుట్ర చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్



నాయకుల కనుచూపుమెరలో పనిచేస్తున్న అధికారులు సిబ్బంది వార్డెన్లు వారు తీరును మార్చుకోకుంటే మంత్రులు పొన్నం ప్రభాకర్ కొండ సురేఖ దామోదర రాజనర్సింహ ముఖ్యమంత్రి రేవంత్ దృష్టికి తీసుకువెళ్లి ఇక్కడి నుంచి బదిలీ చేయిస్తామని హెచ్చరించారు. పేద విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన హాస్టల్లో నాణ్యమైన భోజనం అందించేందుకు అన్ని రకాల సరుకులను ప్రభుత్వం అందిస్తున్నదని అన్నారు. కానీ వార్డెన్లు కాంట్రాక్టర్లు కుమ్మక్కై ప్రభుత్వం అందించిన సరుకులను అమ్ముకొని డబ్బులు కూడా పెట్టుకుంటున్నారు అని మండిపడ్డారు. ఇప్పటికైనా వార్డెన్ కాంట్రాక్టర్ తమ బుద్ధి మార్చుకొని విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న నూతన డైట్ మెన్ ప్రకారం వంటచేసి



విద్యార్థులకు అందించాలని లేకపోతే ఇబ్బందులు పడక తప్పదని హెచ్చరించారు. మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలతో పాటు సిద్ధిపేటలో ఉన్న హాస్టల్లో ఇదే తరహా మోసాలకు పాల్పడుతున్న వార్డెన్ కాంట్రాక్టర్లపై ఉన్నతాధికారులు చొరవ తీసుకొని వారిపై క్రిమినల్ కేసును నమోదు చేయాలని అన్నారు. 10 సంవత్సరాల పాలనలో అన్ని వర్గాల వారిని మోసం చేసిన టిఆర్ఎస్ నాయకుల భ్రమల నుండి కొమ్ముకాస్తున్న పలువురు అధికారులు బయటకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట జిల్లా మహిళ ముద్దం లక్ష్మి ,బుచ్చిరెడ్డి , గుర్రం శ్రీనివాస్ రెడ్డి పాండు , కలీం ఉద్దీన్ ,గయ్యాజుద్దీన్ , అక్బర్ ,చోటా అజ్మత్ , చంది రెడ్డి రాజశేఖర్ రెడ్డి, కవిత ,వనజ, సాంబమూర్తి పాల్గొన్నారు.



# జాతీయ స్థాయిలో రాష్ట్రానికి పేరు తేవాలి

- మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

**రామాయంపేట జనవరి 7(సిరి న్యూస్):** క్రీడాకారులు తమ ప్రతిభను క్రీడల్లో ప్రదర్శించి రాష్ట్రానికి దేశ వ్యాప్తంగా పేరు తేవాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. ఆటలు ఆరోగ్యానికి మానసిక వికాసానికి ఎంతో తోడ్పడతాయని ప్రతి ఒక్కరు ఆటల్లో నిత్యం సాధన చేయాలని మల్కాజిగిరి, రామాయంపేటల మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. రామాయంపేట పట్టణానికి చెందిన యువజ్యోతి ఆర్చరీ, ఫుట్ బాల్ అకాడమీ ఏర్పాటు చేసి ప్రాథమిక విలువిద్యకు సంబంధించి శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం, సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాధన చేసి రామాయంపేట, మెదక్ పట్టణాలకే కాకుండా రాష్ట్రానికి కూడా జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో మంచి పేరు తేవాలని ఆయన అభిలషించారు. సీఎం రాష్ట్ర స్థాయి విలువిద్య పోటీల్లో ప్రతిభ కనబరిచిన కస్తూరి హర్షవర్ధన్ చూపిన ప్రతిభకు ఆయన ప్రశంసించారు. జాతీయ స్థాయిలో ఫుట్బాల్ క్రీడాకారుడు శరత్చంద్రను కూడా ఆయన ఆశీర్వదించారు. హైదరాబాద్ ఫుట్బాల్ టోర్నీలో ప్రతిభ చూపిన యువజ్యోతి క్రీడాకారులతో పాటు భానుదాస్ అభిరామ్ గోపాలస్వామి తదితరులకు క్రీడా ధ్రువ పత్రాలు అందజేశారు అంతకు ముందు ఆయన శివ జ్యోతి ఆర్చరీ ప్రాథమిక శిక్షణ కేంద్రాన్ని బాణం వేసి ప్రారంభించారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాతం రావు పోచమ్మల అశ్విని శ్రీనివాస్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు పుట్టి రాజు, శ్రీధర్ రెడ్డి, శివ ప్రసాద్ రావు, శంకరయ్య, కుమార్ సాగర్, మార్నింగ్ స్టార్స్ రామాయంపేట క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు బసనపల్లి మల్లేశ్, రెడ్డమైన నరేశ్, చింతల స్వామి బాలకృష్ణ, సుంకోజి దామోదర్, అమరేందర్ రావు, దోమకొండ యాదగిరి, నమూళ్ళ సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

- పాల్గొన్న ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**నారాయణఖేడ్, జనవరి 7 సిరి న్యూస్ :** కామారెడ్డి పట్టణంలోని గాంధీ గంజ్ లో వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణలో నూతనంగా నియామకమైన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కార్ పాల్గొన్నారు.




- దొంగను ఎక్కడైనా న్యాయవాదితో విచారణ చేస్తారా
- మాజీ మంత్రి కేటీఆర్‌కు మెదక్ ఎంపీ రఘునందన్ రావు సూటి ప్రశ్న
- జెండా ఊపి 108 వాహనాన్ని ప్రారంభించిన మెదక్ ఎంపీ

# తప్పు చేయకుంటే భయమెందుకు!

## ఏసీబీ, ఈడీ కేసులను న్యాయంగా ఎదుర్కోవాలి

**మనోహరాబాద్. జనవరి 7 సిరి న్యూస్ :** ఎలాంటి తప్పు చేయని నీకు ఏసీబీ, ఈడి కేసులకు భయమెందుకు వచ్చిందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాజీ మంత్రి కేటీఆర్ ను ప్రశ్నించారు. లొట్టపీసు కేసులకు భయపడనంటివి, వారి నోటీసులకు భయం పుట్టుకొచ్చిందా అని మండిపడ్డారు. దొంగలను ఎక్కడైనా న్యాయవాదుల సమక్షం లో పోలీసులు విచారణ జరుపుతారా అని కేటీఆర్ ను నిలదీశారు. హైకోర్టులో క్యాష్ పిటిషన్ కొట్టివేస్తే జ్వరం పుట్టుకొచ్చిందా కేటీఆర్ అని మండిపడ్డారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంజూరైన 108 అంబులెన్స్ వాహనాన్ని రాష్ట్ర బిజెపి నాయకుడు నత్తి మల్లేష్ ముదిరాజ్, టిఆర్ఎస్ నాయకుడు పురం రవికుమార్ ముదిరాజ్, డాక్టర్లు, వైద్య సిబ్బందితో కలిసి మెదక్ ఎంపీ రఘునందన్ రావు జెండా ఊపి ప్రారంభించారు. ఆరోగ్య కేంద్రంలో పేద ప్రజలకు, సామాన్యులకు అందుతున్న వైద్య వివరాలను



వైద్యులను అడిగి తెలుసుకున్నారు. సాక్షాత్తు దేవుళ్ళతో సమానమైన డాక్టర్లు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవ అందించి ఆదుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ పోలీసులంటే గౌరవం లేదా, మీ పదేళ్ల పరిపాలనలో పోలీసులు అద్భుతంగా పని చేస్తున్నారని కితాబు ఇచ్చిన నీవు అధికారం కోల్పోగానే పోలీసుల పనితీరుపై తప్పు పట్టడం సరికాదని గుర్తు చేశారు. చట్టం తన పని తాను చేసుకుంటుందని తప్పు చేసిన వారికి శిక్షలు తప్పవని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అజయ్ కుమార్, డాక్టర్లు జోష్నా, సమత, హోమియో డాక్టర్ వైష్ణవి, సి హెచ్ ఓ బాలనర్సయ్య, ఏఎన్ఎంలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



- ఎంపిక బాధ్యత రెవెన్యూ అధికారులదే
- గ్రామాలలో పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరిగేట్లు చూడాలి
- ఫిర్యాదులు రాకుండా గ్రామ సభల్లో చర్చించి లబ్ధిదారుల ఎంపిక చేయాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**సంగారెడ్డి, జనవరి 7 సిరి న్యూస్ :** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో రెవెన్యూఅధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని వచ్చిన దరఖాస్తులను వ్యక్తిగతవిచారణ జరిపి,గ్రామసభలలో చర్చించిలబ్ధిదారులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు.మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఆర్డీవోలు తహసిల్దార్లు ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలతో, జిల్లాలో ఎక్కడ కూడా ఇండ్లు ఉన్న లబ్ధిదారులు ఇచ్చారు, లేని వారికి ఇవ్వలేదు, అన్న ఫిర్యాదు రాకుండా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ అధికారుల విచారణ అనంతరం గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు ఇందిర మహిళలకు లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో పెండింగ్ ఉన్న వాటిని, గ్రామాల్లో లేని వారిని గ్రామాలకు పిలిపించి వారి వివరాలు సేకరించి సర్వే పూర్తయి ఎలా అధికారులు చూడాలని అన్నారు.జిల్లాలోని కొల్లూరు ,తెల్లాపూర్ లలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అంగన్వాడి కేంద్రాలు, అమ్మ ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేసేలా జిల్లా వైద్యాధికారి, జిల్లా విద్యాధికారి, డిడబ్ల్యువోలు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు అందజేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణాలు లబ్ధిదారులతో చర్చించి ఇందిరమ్మ ఇండ్ల కింద బదిలీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొల్లూరు తెల్లాపూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో సొసైటీల ఏర్పాటు కోసం సహకార శాఖ అధికారులతో చర్యలు చేపట్టాలని అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. నిర్మాణం పూర్తయిన ఇండ్లు లబ్ధిదారులకు అందజేసేలా అధికారులు అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు . డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్,హౌసింగ్ పీడీ. చలపతి, మండల ప్రత్యేక అధికారులు, తాసిల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, కాంట్రాక్టులు, తదితరులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.